శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## కళాకారుల గుర్తింపు కార్డు కోసం దరఖాస్తు చేసుకోండి

**నెల్లూరు అర్బన్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త** జిల్లాలో కళాకారుల గుర్తింపు కార్డులు కావాల్సిన కళాకారులు ఈనెల 7వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కే.సదారావు ఒక ప్రకటనలో తెలిపారు. కళాకారుల గుర్తింపు కార్డులు, జారీ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సాంస్కృతిక శాఖ నిర్ణయించిందని, అందువల్ల జిల్లాలో వివిధ కళా రంగాల్లో ఉన్న కళాకారులు గుర్తింపు కార్డు కోసం నిర్ణీత దరఖాస్తులలో జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి, కలెక్టరేట్ కాంపౌండ్, నెల్లూరు వారికి పూర్తి చేసిన దరఖాస్తును పంపాలని ఆయన కోరారు. దరఖాస్తు కోసం 9618432664 నెంబరుకు కార్యాలయ వేళల్లో సంప్రదించాలని కోరారు.

## నగరంలో హైకోర్టు న్యాయమూర్తులు





**నెల్లూరు క్రైమ్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త** నెల్లూరు నగరంలోని కోర్టు ప్రాంగణంలో జరిగే న్యాయాధికారుల సదస్సుకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ జయసూర్య జస్టిస్ సుబ్బారెడ్డిలను నెల్లూరు ఆర్అండ్‌బి అతిధి గృహంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించించిన జిల్లా ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి. ఈ సందర్భంగా ఆయన న్యాయమూర్తులతో కాసేపు జిల్లాలో పోలీసులు అవలంభిస్తున్న చర్యలు, నేరాలు అదపునకు జిల్లా పోలీసులు చేస్తున్న కృషిని వివరించారు.

## న్యాయాధికారుల వర్క్‌షాప్



**నెల్లూరు క్రైమ్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త** నగరంలోని కోర్టు ప్రాంగణంలో హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ జైసూర్య, జస్టిస్ సుబ్బారెడ్డి నేతృత్వంలో జిల్లా జడ్జి యామిని న్యాయాధికారుల వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తులు మాట్లాడుతూ నేటి సమాజంలో నేరాలు భారి నుంచి ప్రజలను రక్షించడానికి నేరస్తులను కఠినంగా శిక్షించాల్సిన బాధ్యత న్యాయమూర్తులని తెలిపారు. నేరాలు జరగకుండా ఉండటానికి కఠిన తరమైన శిక్షలు విధించడమే కాకుండా, అందరికి అందుబాటులో ఉండే విధంగా న్యాయ సలహాలు అందించాలని అందుకు న్యాయాధికారులు కూడా తమ వంతు పాత్ర నిర్వహించాలని తెలిపారు. న్యాయమూర్తులు తమ సలహాలను సందేహాలను నివృత్తి చేసుకోవడానికి ఇలాంటి వర్క్‌షాప్‌ను నిర్వహించడం ఎంతో ఆనందకరంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లాలో ఉన్నటువంటి న్యాయమూర్తులు అందరూ పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్షా శిబిరాలను గ్రామీణ ప్రాంత ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మలేరియా అధికారిణి డాక్టర్ హుసేనమ్మ అన్నారు. కోవూరు మండలం లేగుంటపాడు గ్రామంలో శనివారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ శిబిరంలో ఏడు రకాల పరీక్షలు నిర్వహించడమే కాకుండా స్పెషలిస్ట్ డాక్టర్లచే వైద్యసేవలు కూడా అందించడం జరుగుతుందన్నారు. అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులకు కూడా రెఫర్ చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం కల్పించిన ఇటువంటి మంచి అవకాశాలను ప్రజలు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రజలు పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి అంటు వ్యాధుల నుంచి కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఇర్ఫాన్, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

## కోనలో వైభవంగా నృసింహుని నిత్యకళ్యాణం



**పెంచలకోన(రాపూరు), సెప్టంబరు30 ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శనివారం శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామి వారికి ప్రత్యేకంగా అబిషేకం నిర్వహించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉదయం 9.30 గంటలకు స్వామి వారి ఆస్థాన మండపంలో స్వామి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి వేదపండితులు, వేదమంత్రాలు, మంగళవాయిద్యాల మద్య స్వామి వారి కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి వారిని ప్రత్యేకంగా ఆలంకరించి తిరుచ్చిపై వుంచి బోయిలు మొసుకుంటూ వచ్చి స్వామి వారి సహస్ర దీపాలంకరణ మండపంలో వుంచి వేదపండితులు స్వామి వారికి ఊంజల్ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామి వారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన,వసతి ఏర్పాట్లను ఆలయ ఇఒ జనార్ధన్ రెడ్డి, ఇతర అధికారులు వర్యవేక్షించారు.స్వామి వారి పూజా కార్యక్రమాలు,కళ్యాణత్సోవం ఏర్పాట్లను ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు శశి స్వామి, మధు స్వామి, నాగరాజు స్వామి, వినోద్ స్వాములు వేదంత్రాలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు.

## అన్నారెడ్డిపాళెంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం



**సంగం సెప్టెంబర్ 30 ప్రభాతవార్త** సంగం మండలంలోని అన్నారెడ్డిపాలెం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ కూర్మనాధ్,పరిశీలించారు. తహసిల్దారు నాగరాజు ఎంపిడిఒ గోపికి,మెడికల్ ప్రతిమకు పలుసూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతు రాష్ట్రంలో ప్రజలందరు ఆరోగ్యంగా ఉండాలని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈకార్యక్రమాన్ని చేపట్టిందని వారు తెలిపారు. గ్రామంలో వాలింటర్లు సర్వే నిర్వహించి ప్రతి ఇంటిలో ఎవరు అనారోగ్యంతో ఉన్నారో గుర్తించడం జరిగిందని అన్నారు. వారికి రక్తపరీక్షలు, ఇసిజి, బిపి పరీక్షలు నిర వ్రహించి మందులు కూడా ఇవ్వడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమం చాలా అద్భుతమైన కార్యక్రమని అన్నారు.ఈకార్యక్రమంలో అప్తమాలజిస్టు శ్రీలేఖ, జనరల్ మెడిసన్ యూసప్, చిన్నపిల్లల స్పెషలిస్టు శ్రీవేణి, డాక్టర్ శ్రీనివాసులురెడ్డి వైద్యపరీక్షలు నిర్వహించారు. వైసిపినాయకులు కంటాబత్తిన రఘునాదరెడ్డి,విజపిఆర్‌డి రమేష్‌బాబు,సెక్రటరీ ప్రవీణా సచివాలయం సిబ్బంది,మహిళా పోలీసులు, అంగన్‌వాడీ టీచర్లు,వాలింటర్లు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పరిశీలించిన జెసి



**బుచ్చి సెప్టెంబర్ 30 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పంచేడు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ కూర్మనాధ్,ప్రత్యేకాధికారి బాపిరెడ్డి పరిశీలించారు.

జిలా ్ల రైతువిభాగం అద్యక్షులు సూరా శ్రీనివాసులురెడ్డి పర్యవేక్షణలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర వ్రహించారు.జిల్లా అధికారులు తహసిల్దారు సుదీర్,ఎంపిడిఒ పెంచలశ్యామ్‌కి,మెడికల్ ఆఫీసర్ అహ్మద్‌బాషా, పలుసూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతు రాష్ట్రంలో ప్రజలందరు ఆరోగ్యంగా ఉండాలని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈకార్యక్రమాన్ని చేపట్టిందని వారు తెలిపారు.

గ్రామంలో వాలింటర్లు సర్వే నిర్వహించి ప్రతి ఇంటిలో ఎవరు అనారోగ్యంతో ఉన్నారో గుర్తించడం జరిగిందని అన్నారు. ఇప్పటి వరకు గ్రామంలో 370 మంది అనారోగ్యవంతులుగా గుర్తించడం జరిగిందని చెప్పారు. వారికి రక్తపరీక్షలు, ఇసిజి, బిపి పరీక్షలు నిర వ్రహించి మందులు కూడా ఇవ్వడం జరిగిందని అన్నారు.

ఈ కార్యక్రమం చాలా అద్భుతమైన కార్యక్రమని అన్నారు.ఈకార్యక్రమంలో గైనకాలజిస్టు స్రవంతి,ఎముకల స్పెషలిస్టు డాక్టర్ జ్యోత్స్న, జనరల్ మెడిసన్ డాక్టర్ అహ్మద్‌భాషా, చిన్నపిల్లల స్పెషలిస్టు డాక్టర్ స్వరూపా, ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించారు.ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఉమా, వైద్యసిబ్బంది,మహిళా పోలీసులు,అంగన్‌వాడీ టీచర్లు ప్రజలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడతాం




**కావలి, సెప్టెంబరు 30 ప్రభాతవార్త** కావలి, పరిసర ప్రాంతాలలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి తెలిపారు. సాధారణ తనిఖీలలో భాగంగా కావలి డిఎస్పీ కార్యాలయాన్ని శనివారం ఎస్పీ తనిఖీలు నిర్వహించారు. కావలి డివిజన్‌లో క్రైమ్, తదితర అంశాలపై పోలీస్ అధికారులతో చర్చించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కావలి పట్టణంలో, జాతీయ రహదారిపైన యాక్సిడెంట్లు జరగకుండా చూసేందుకు హైవో ప్రెటోలింగే కాకుండా నిరంతరంగా హైవే పైన ఒక సిఐ, ఒక ఎస్ఐ కానీ వుండేటట్లు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే ఇళ్లల్లో దొంగతనాలు జరగకుండా బీట్ కానిస్టేబుల్స్‌ను పెంచి దొంగతనాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలోని ప్రజలు హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతున్నారని వారికి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌పైన ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందని తెలిపారు. పార్కింగ్‌కు కేటాయించిన స్థలాలోనే వాహనాలు పార్కింగ్ చేసుకునేలా చర్యలు చేపడుతున్నామన్నారు. బర్రెలు, గొర్రెలను తరలించేటప్పుడు తప్పనిసరిగా ఎక్కడి నుండి తరలిస్తున్నారో ఆ ప్రాంతానికి చెందిన సచివాలయం ద్వారా సంబంధిత పత్రాన్ని వెంట పెట్టుకోవాలన్నారు. త్వరలో పెండింగ్ కేసులపై దృష్టి పెట్టి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. కావలి పట్టణంలో జరిగిన దొంగతనాలపై కూడా ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందన్నారు. త్వరలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజలకు ట్రాఫిక్‌పై అవగాహన కల్పిస్తామని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో కావలి డిఎస్పీ వెంకట రమణ పాల్గొన్నారు.

# కావలి టిడిపిలో వర్గపోరు...పరస్పర దాడులు



**కావలి రూరల్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త** కావలి పట్టణ తెలుగుదేశం పార్టీలో వర్గపోరు మరోసారి బయటపడి పరస్పర దాడులు చేసుకుంటున్న సంఘటన చోటుచేసుకుంది. కావలి మాజీ ఎయంసి చైర్మన్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు వర్గం, పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు వర్గం శనివారం కావలి టిడిపి కార్యాలయంలో ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడంతో ఆ ప్రాంతం రణరంగంగా మారింది. ఒకరిపై ఒకరు కావలి వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదులు చేసుకున్నారు.

ఒకానోక దశలో మలిశెట్టి వెంకటేశ్వర్లు వర్గీయులు జ్యోతిబాబురావుపై దాడికి దిగగా ఆయనను టిడిపి కార్యాలయంలో ఒక గదిలో వుంచి దాడి చేయనీయకుండా అడ్డుకున్నారు. ఈ దాడుల్లో మలిశెట్టి వెంకటేశ్వర్లు వర్గీయుల్లో ఇద్దరికి, బాబురావు వర్గీయుల్లో ఇద్దరికి గాయాలు కాగా వారిని కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు. ఈ దాడులు అంతాకూడా టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు సమక్షంలో జరగడం విశేషం. కావలి తెలుగుదేశం పార్టీ శుక్రవారం నిర్వహించిన ర్యాలీలో మలిశెట్టి వెంకటేశ్వర్లు వర్గీయుల మహిళలను జ్యోతిబాబురావు ఏదో అన్నాడని మలిశెట్టి సతీమణి విజయలక్ష్మి దీక్షా శిబిరానికి వచ్చారు. అక్కడే జ్యోతిబాబురావు వుండడంతో ర్యాలీలో జరిగిన సంఘటనను ప్రస్తావనకు రావడంతో మాటమాట పెరిగి దాడులు చేసుకున్నారు. పార్టీలో తన పెత్తనమే జరగాలని మలిశెట్టి తనను హత్య చేసేందుకు వెనుకాడడం లేదని ఆరోపిస్తూ కావలి ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో జ్యోతిబాబురావు ఫిర్యాదు చేశారు.

# బెల్టు షాపులతో కుటుంబాలు నాశనం



**వరికుంటపాడు, సెప్టెంబర్ 30,ప్రభాతవార్త :** మద్యం బెల్టు షాపులు నిర్వహణ ద్వారా తమ కుటుంబాల నాశనం అవుతున్నాయంటూ మహిళలు కన్నీటీ పర్యంతంతో ఆందోళన కు దిగి నిరసన వ్యక్తం చేశారు.మండలంలోని విరువూరు గ్రామంలో అనధికారికంగా మద్యం షాపులను కొంత మంది వ్యక్తులు సెబ్ ,పోలీసులతో కుమ్మకై 4 షాపులను నిర్వహిస్తున్నారంటూ శనివారం స్థానిక మహిళలు ,యువత గ్రామ సచివాలయం వద్ద ఆందోళనకు దిగారు.తాము ఎన్నిసార్లు పోలీసులకు,సెబ్ అధికారులకు తమ గోడును వెళ్ళబుచ్చుకున్న అధికారులు మాత్రం ఆ బెల్టు షాపుల నిర్వహణదారులకు వంత పలుకుతూ,కంటి తుడుపు చర్యగా షాపుల వద్దకు వెళ్ళి ,ఏమి దొరకలేదు అంటూ చేతులు దులుపుకుంటూన్నారనీ,ఈ షాపుల వద్ద ప్రతి నెల వేల రూపాయలు మామూళ్ళు తీసుకుంటున్నారనీ, అందుకనే అధికారులు బెల్టుషాపుల వారికి అండగా నిలుస్తున్నారంటూ బహిరంగ విమర్శలు గుప్పించారు.తమ గోగు ను జిల్లా అధికారులకు తెలిపితే అయిన పరిష్కారం దొరుకుందనే ఆశతో జగనన్న కు చెబుదాం (స్పందన) అర్జీలు పెట్టినా,ఉన్నతాధికారులు కూడా పట్టించుకోకపోవడంపై తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు.పగలు,రాత్రి అనే తేడా లేకుండా చిన్న పెద్దా అనే భేదం లేకుండా అందరికి మద్యం అందుబాటులో ఉంటుందనీ,తమ భర్తలు పనికి వెళ్ళి 400 రూపాయలు సంపాదిస్తే,ఆ నాలుగు వందలు మద్యంకు చెల్లించి ,కుటుంబ సభ్యులకు కూడు,గుడ్డ లేకుండా చేయడమే కాక తమ పై వారి ప్రతాపాన్ని చూపుతున్నారనీ,కుటుంబ కలహాలకు దారి తీస్తున్నాయనీ,తమజీవితాలను నాశనం చేస్తూన్నారంటూ పలువురు మహిళలు కంటి నీరు పెట్టుకోవడం మహిళలు ఎదుర్కోంటూన్న సమస్య కళ్ళకు కనబడుతుంది.ఓ చిన్న గ్రామంలోనే 4 బెల్టు షాపులు నిర్వహిసున్నారంటే ఇక్కడే జరిగే వ్యాపారం ఎంత మాత్రం ఉందో తెలుపవచ్చనీ ,కాబట్టి తమ కుటుంబాలు నాశనం కాకుండా,తమ బిడ్డలు రోడ్డు పాలు కాకుండా జిల్లా ఎస్పీ ,సెబ్ ఎస్పీ లు దృష్టి సారించి ,బెల్టు షాపుల నిర్వహణ ను అడ్డుకోవాలనీ,మాముళ్ళు మత్తులో ఊగుతున్న సెబ్,పోలీస్ ల పై కఠిన చర్యలు తీసుకొవాలనీ మహిళలు కోరుతున్నారు.

# 43 వేల కోట్ల రూపాయలు అవినీతి చేసి బెయిల్‌పై తిరుగుతున్న సియం జగన్



**కావలి, సెప్టెంబరు 30 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తన తండ్రి పదవీకాలంలో 43 వేల కోట్ల రూపాయలు అవినీతి చేసినట్లు సిబిఐ చార్జ్‌షీట్ వేసిన కేసులలో వుండి బెయిల్‌పై బయటకు వచ్చి పది సంవత్సరాలుగా దుర్మార్గాలు చేస్తున్నారని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తీవ్ర స్థాయిలో దుయ్యబట్టారు. తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా కావలి టిడిపి ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో కావలి టిడిపి కార్యాలయం నుండి గ్రామదేవత కలుగోళమ్మ ఆలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీ స్థాయిలో పాల్గొని అమ్మవారికి పసుపు,కుంకుమ, రవిక పెట్టి చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్ నుండి త్వరగా బయటకు రావాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడారు. నారా చంద్రబాబు నాయుడు నిర్దోషి అని తెలిపారు. ఏ తప్పు చేయని ఆయనను కాపాడాలని కలుగోళమ్మ అమ్మవారికి పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. చంద్రబాబునాయుడు రాజకీయ జీవితం 45 సంవత్సరాలు అని తెలిపారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేశారన్నారు. కొండను తవ్వి కూడా ఎలుకను పట్టుకోలేక పోయారని ఎద్దేవ చేశారు. నిర్దోషి అయిన చంద్రబాబునాయుడుని జైలులో పెట్టి జగన్ ఆనందపడుతున్నాడన్నారు. ప్రజల్లో ఒక ప్రభంజనం వచ్చిందని రానున్న ఎన్నికల్లో తప్పకుండా జగన్‌కు శిక్ష తప్పదని హెచ్చరించారు. రాష్ట్రం, రాష్ట్ర ప్రజలు అని నిరంతరం పాకులాడిన చంద్రబాబునాయుడుని అరెస్ట్ చేయడం వల్ల ఇతర రాష్ట్రాలు, దేశం, విదేశాలలో సైతం ఆయనకు మద్దతుగా బయటకు వచ్చి నిరసనలు తెలియజేశారన్నారు. పాపాలు పండే రోజులు దగ్గరలోనే వున్నాయన్నారు. కలుగోళమ్మ తల్లిని ఒకటే కోరుకుంటున్నానని నారా చంద్రబాబు నాయుడుని బయటకు తీసుకు వచ్చి ముఖ్యమంత్రిని చేసి ఈ రాష్ట్రాన్ని కాపాడాలని కోరుకోవడం జరిగిందని తెలిపారు. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ఒక రియల్ హీరో అనిపించు కున్నాడని తెలిపారు. చంద్రబాబు నాయుడుని జైలులో పవన్ కళ్యాణ్ చూసి వచ్చిన తర్వాత ఆయన మాట్లాడిన తీరు గుండెల్లో హత్తుకుందని తెలిపారు. కలుగోళమ్మ తల్లి చంద్రబాబుని రక్షించి దోషులను శిక్షించాలని ఆయన తెలిపారు.

## శింగారెడ్డిపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష



**సీతారామపురం సెప్టెంబర్ 30 ప్రభాతవార్త** సీతారామపురం మండలంలోని శింగారెడ్డిపల్లి సచివాలయం పరిధిలో జరిగిన ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి హాజరైయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతు పేదవారికి కార్పోరేటు వైద్యశాలలో మెరుగైన వైద్యం అందించిన ఘనత దివంగతనేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి దక్కుతుందని అన్నారు.ప్రతి కుటుంబానికి ఆరోగ్యం ప్రదానం అని భావించి వారికి మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్షా క్యాంపులను ఏర్పాటు చేశారని అన్నారు.అయిశ్వర్యం కన్నా ఆరోగ్యం ప్రదానమైనదని కోట్ల రూపాయాలు ఉండి కూడా మెరుగైన వైద్యం అందని ఘటనలు చాలా ఉన్నాయని పేర్కున్నారు.ప్రతి ఒక్కరికి సంక్షేమపథకాలతోపాటు ఆరోగ్యంపై కూడా ప్రదానంగా దృష్టి సారించామని పేర్కున్నారు.జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రతి కుటుంబం వద్దకు వెళ్లి ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.పేదలకు ఉచితంగా వైద్యసేవలు అందించే జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్నిప్రారంబించడం ఆనంద కరంగా ఉందని వారు తెలిపారు.ఈకార్యక్రమంలో ఎంపిడిఓ రంగసుబ్బరాయుడు,తహసిల్దారు సుధాకర్‌రావు, డాక్టర్ స్వప్న, వైసిపి నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గోన్నారు.

## ఉదయగిరిలో మోత మోగించిన టిడిపినేతలు



**ఉదయగిరి సెప్టెంబర్ 30 ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరి బస్టాండ్ సెంటర్‌లో టిడిపి మండల కన్వీనర్ బయ్యన్న యాదవ్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా దూం..దాం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కేవలం రాజకీయ కక్షతో నారా చంద్ర బాబునాయుడు మీద కేసులు పెట్టి అక్రమంగా అరెస్టు చేసిన జగన్‌కు వైసిపి ప్రభుత్వానికి గుండెలు అదిరేలా ఈకార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఉదయగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బొల్లినేని రామా రావు ఆదేశాలతో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు వినూత్నమైన నిరసన కార్యక్రమాలను చేప ట్టినట్లు తెలిపారు.రాబోయే రోజులలో మరెన్ని ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చెప్పారు.ఉదయగిరి మండల తెలుగుదేశం పార్టీనాయకులు,కార్యకర్తలు చేపట్టిన ఈకార్యక్రమానికి తెలుగుదేశం పార్టీనా యకులు,కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చారు.ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు ఓబుల్‌రెడ్డి,నల్లిపోగు నరసింహులు,బొజ్జా నరసింహులు,శివా,రియాజ్, సందానీ,తదితరులు పాల్గోన్నారు.

## ప్రజలకు వరం ఆరోగ్య సురక్ష పధకం



**ఉదయగిరి సెప్టెంబర్ 30 ప్రభాతవార్త** ఉదయగిరి మండలం శకునాలపల్లి గ్రామంలో కొత్తగా నేర్మించిన విలేజి క్లీనిక్ భవనంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని శకునాలపల్లి సర్పంచ్ కల్లూరు వెంకటేశ్వ ర్లురెడ్డి ఆద్వర్యంలో నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఉదయగిరి నియోజకవర్గ సమన్వ యకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పాల్గోన్నారు. ఈకార్యక్రమంలో బాగంగా ఆయన మాట్లాడుతు జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమప పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఏ ప్రభుత్వం చేపట్టలేక పోయిందని అన్నా రు.ఆయన చేపట్టిన పదకాలు ప్రజలకు ఎంతో మేలు చేకూర్చే విదంగా ఉన్నాయని ఆయన తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష పథకంలో 750 రోగాలకు చికిత్స నిర్వహించి రోగులకు ఉచితంగా మందులు పంపిణి చేయడం జరుగుతుందని అన్నారు. వైద్యులు ఇంటింటి సర్వే నిర్వహించి శకునాలపల్లి గ్రామ పం చాయితీలో 5 వందల మందిని ఆరోగ్య సురక్ష పథకం కింద చేర్చారని వారందరు 5 గురు స్పెషలిస్టు డాక్టర్లు చేత మెరుగైన వైద్యం పొందారని తెలిపారు.జగనన్న సురక్ష పథకం ఒక వరం లాంటి దని వైద్యులు ఇంటి వద్దకే వచ్చి అనారోగ్యంగా ఉన్న వారిని గతంలో ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స చేయించుకున్న వారికి పరిక్షలు నిర్వహించి వారి ఆరోగ్య స్దితి గతులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తు వారికి మెరుగైన వైద్యం ఇంటి వద్దకే చేరుతుందని తెలిపారు.ప్రజలకు పేదవారికి వైద్యం అందరి ద్రాక్ష కాకూడదని జగనన్న ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ సందర బ్బంగా ఐసిడిఎస్ ప్రాజక్టు వారు ఏర్పాటు చేసిన స్టాల్స్ పరిశీలించిన ప్రభుత్వం ఇస్తున్న ఆరోగ్యమైన ఆహారాన్ని ఎన్ని రకాలుగా తయారు చేసుకోని ఆరోగ్యాన్ని పొందవచ్చు వారికి అవసరమైన సలహాలు సూచనలు ఇవ్వడానికి ఎప్పుడు అందుబాటులో వైద్యులు ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.2024 జగనన్న ప్రవేశపెట్టిన పథకాలను ఆయన గెలుపుకు నాంది అవుతాయని ఆయనగెలుపులో ఉదయగిరి నుండి ఎమ్మేల్యేగా గెలుపొం దుతామని ఆయన తెలిపారు.ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ ఇఒ వినిషా, డాక్టర్ శివకల్పనారెడ్డి, వెంకటేశ్వ ర్లురెడ్డి,కృష్ణారెడ్డి,మండల కన్వీనర్ ఓబుల్‌రెడ్డి,ఎండిఒ ఈశ్వరమ్మ,సచివాలయం సిబ్బంది,ఆరోగ్య సిబ్బంది పాల్గోన్నారు.

## అల్లూరులో టిడిపి ఆధ్వర్యంలో హారన్ మోత



**అల్లూరు, సెప్టెంబరు 30 ప్రభాతవార్త** అల్లూరు మండలంలోని టిడిపి శ్రేణులు చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు శనివారం బైక్‌లతో ర్యాలీ నిర్వహిస్తూ హారన్ మోగించారు. చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా తాడేపల్లిలోని ముఖ్యమంత్రి జగన్‌కు హారన్ వినపడేలాఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని అల్లూరు మండల టిడిపి అధ్యక్షులు బండి శ్రీనివాసు లురెడ్డి తెలిపారు. మా చంద్రబాబుపై ఎన్ని అక్రమ కేసులు పెట్టినా నేటికీ సాక్షాదారాలు చూపించలేక పోయారని కడిగిన ముత్యంలా బయటకు వస్తారని తెలిపారు. సైకో పోవాలి...చంద్రబాబు రావాలని తెలి పారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బుర్లా కృష్ణారెడ్డి, నజీర్‌బాషా, రామిశెట్టి కృష్ణ చైతన్య, అలగర రమణయ్య, కావలి వెంకయ్య, జగన్మోహన్‌రావు, చెంతాటి రాజశేఖర్‌బాబు, బిట్ర గుంట వెంకట చైతన్య, అల్లూరు మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రీన్ అంబాసిడర్‌లకు ఘన సన్మానం

**మనుబోలు,సెప్టంబర్30,ప్రభాతవార్తః**పారిశుధ్య కార్మికులను గుర్తించుకొని వారిని సన్మానించడం మనభాద్యతని జిల్లా పంచాయతీ అదికారి సుస్మితారెడ్డి అన్నారు.స్దానిక ప్రభుత్వ జూనియర్ కాలేజి ప్రక్కన చెత్తసంపద కేంద్రంలో శనివారం ఉదయం జగనన్న సంకల్ప కార్యక్రమంలో భాగంగ క్లాప్ మిత్రాలతో కాఫీ మరియు సన్మాన కార్యక్రమానకి ఆమె ముఖ్యఅతిదిగ విచ్చేసి ఆట్లాడారు.కరోనా సమయంలో పారిశుధ్య కార్మికులు చేసిన సేవలను ఆమె గుర్తుచేశారు.ఈసందర్భంగ మనుబోలు,పిడూ రు,జట్ల కొం దూరు,కొమ్మలపూడి,మడమనూరు అక్కంపేట గ్రామల కార్మికులను సన్మానించారు.అనంతరం క్లాప్ మిత్రాలతో కాఫీసేవించారు.ఈసమావేశంలో ఉపసర్పంచ్ కడివేటి చంద్రశే ఖరరెడ్డి చెత్త సంపదగూర్చి మా ట్లాడి పంచాయతీకి ఆటో అవసరమని కోరారు.ఈకార్యక్రమంలో ఎం.పి.పి గుండాల వజ్రమ్మ,సర్పంచ్ పద్మ మ్మ,సీనియర్ వై.సి.పినేత చిట్టమూరు అజయ్‌కుమార్‌రెడ్డి,పంచాయతి కార్యదర్శి వెంకటరమణ య్య, పంచాయతి కార్యదర్శులు రాజేశ్వరి,సోని,కృష్ణవేణి,డి.ఆర్.పిలు హజరత్‌బాబు,ప్రసాద్‌రెడ్డి,సోషల్‌మీడియా ఇన్‌చార్జ్ గుంజి రమేష్,మాజీ సర్పంచ్ విజయభాస్కర్‌రెడ్డి,ఎ.ఎస్.ఎం రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## కాపుల ఆత్మగౌరవాన్ని చంద్రబాబు వద్ద తాకట్టు పెట్టారని ఎమ్మెల్యే అనడం సమంజసమా



కావలి, సెప్టెంబరు 30 ప్రభాతవార్త కాపుల ఆత్మగౌరవాన్ని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి కాళ్ల దగ్గర తాకట్టు పెట్టారని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అనడం ఎంత వరకు సమంజసమని అన్నానే తప్ప కావలిలోని కాపు నాయకుల్ని, వైసిపిలో వున్న కాపు నాయకులను వ్యక్తిగతంగా మాట్లాడలేదని కావలి మాజీ ఎయంసి చైర్మన్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు తెలిపారు. కావలి మానస సెంటర్‌లోని మలిశెట్టి కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో నేను వైసిపి నాయకులపై మాట్లాడితే అప్పటి షాడో ఎమ్మెల్యే మన్నెమాల సుకుమార్‌రెడ్డి స్క్రిప్ట్ రాసిస్తే వైసిపి నాయకులు నాపై మాట్లాడేవారన్నారు. ఇప్పుడు ఆయనను ఏ కారణం చేతో పక్కకు పంపారో నాకు తెలియదన్నారు. ప్రస్తుతం కొత్తగా కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, కనమర్లపూడి వెంకట నారాయణలు ఆయన పాత్ర పోషిస్తున్నారన్నారు. వీళ్ల రాసిచ్చిన స్క్రిప్ట్ కూడా చదవడానికి నానా తిప్పలు పడుతున్నారని ఎద్దేవ చేశారు. ఇటీవల జరిగిన మీడియా సమావేశంలో వైసిపి నాయకులు నాపై అభియోగాలు మోపారన్నారు. దానికి సమాధానం చెప్పాల్సి వచ్చిందన్నారు. టిడిపి హయాంలో కాపులకు గౌరవం వచ్చిందని తాను చెబితే కావలిలో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి కాపు కులాన్ని ఆదరిస్తూ, మమ్మల్ని ఎంతో గౌరవిస్తున్నారని దామిశెట్టి సుధీర్‌నాయుడు మాట్లాడాడన్నారు. ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి మీ కుటుంబాన్ని ఎప్పుడూ గౌరవించలేదని, నువ్వు స్టోర్ బియ్యం అమ్ముకుంటుంటే మీ మిల్లుల మీద దాడులు ఎన్నో సార్లు దాడులు చేయించాడో గుర్తు చేసుకోవాలన్నారు. అదే ఆయన సామాజిక వర్గానికి చెందిన వారు రేషన్ బియ్యం తరలిస్తుంటే ఒక్క చిన్న కేసు కూడా పెట్టలేదన్నారు. ఇలాంటివి ఎన్నో జరిగాయన్నారు. నన్ను పార్టీకి రాజీనామా చేయమని అంటావు స్టోర్ బియ్యం కోసం నువ్వు ఎన్ని పార్టీలు మారేవో అందరికి తెలుసునన్నారు. మీ వార్డులో కూడా నువ్వు 4వ స్థానంలో వున్నావని తెలిపారు. టిడిపి పార్టీని అంటిపెట్టుకుని వున్న నన్ను రాజీనామా చేయమని కోరేది నువ్వా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి పదవులు ఇవ్వలేదని నువ్వు ఎన్నో సార్లు తిట్టిన విషయం అందరికి తెలుసునన్నారు. దామిశెట్టి సుధీర్‌నాయుడుకి ఎమ్మెల్యే పదవులు ఇవ్వరని తెలిపారు. ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఎమ్మెల్సీగా పోటీ చేసినప్పుడు మీ వద్ద వున్న ఏడు మంది ఎంపిటిసిలను కాటంరెడ్డి విష్ణువర్దన్‌రెడ్డి ద్వారా వాకాటి నారాయణరెడ్డి ఇచ్చారన్నారు. ఆరు ఓట్లతో ప్రతాప్‌రెడ్డి ఓడిపోయారని ఆ పగ మిమ్మల్ని జీవితాంతం వెంటాడుతుందని తెలిపారు. కావున ఏ పదవులు ఇవ్వరు మరలా మాకు అధికారం వస్తే దామిశెట్టి సుధీర్‌నాయుడు టిడిపి వద్దకు వస్తాడేమోనన్నారు. అల్లూరు సాయి అనే వ్యక్తి అల్లూరులో టుటోరియల్ చెప్పుకుంటూ కాటంరెడ్డి విష్ణువర్దన్‌రెడ్డి వద్ద వుండి ఆయనను నిలువునా ముంచి వెన్నుపోటు పొడిచిన బ్రోకర్ అని విమర్శించారు. వంగవీటి రంగాను చంపిన ప్రథమ ముద్దాయి దేవినేని నెహ్రూ కుమారుడు దేవినేని అవినాష్ ఏ పార్టీలో వున్నాడో చెప్పాలని ప్రశ్నించారు. చంపించుకున్న వంగవీటి రంగా కుమారుడు రాధా టిడిపి పార్టీలో వున్నారని నోటికి వచ్చినట్లు మాట్లాడవద్దని సాయిని హెచ్చరించారు. నారా చంద్రబాబునాయుడు సియంగా వున్నప్పుడు కేంద్ర ప్రభుత్వం 10 శాతం ఓసిలకు రిజర్వేషన్ ఇస్తే అందులో 5 శాతం కాపులకు రిజర్వేషన్ కల్పించే బిల్లును పాస్ చేసి పంపారన్నారు. అదే ఇప్పుడు ముఖ్యమంత్రిగా వున్న జగన్మోహన్‌రెడ్డి ఓదార్పు యాత్రలో గోదావరి బ్రిడ్జి వద్ద కాపులు కలిసి 5 శాతం రిజర్వేషన్ ఇవ్వమని కోరితే ఇచ్చే పనిలేదని చెప్పడం జరిగిందని గుర్తు చేశారు. కష్టపడి పైకి వచ్చానని సాయిలాగా బ్రోకర్ పని చేసి పైకి రాలేదని ఘాటుగా విమర్శించారు. నువ్వు ఒక అమ్మకు అబ్బకు పుట్టి వుంటే నేను ఏమి చేశానో చెప్పాలన్నారు. బీద మస్తాన్‌రావు కాలంలో 3వ వార్డు కౌన్సిలర్ ఇస్తానని ఇవ్వలేదని, నన్ను పట్టించుకోలేదని మండలి కృష్ణారావు మాట్లాడారన్నారు. లక్షలాది రూపాయలకు పెట్రోలు, డీజల్ నీ పెట్రోల్ బంకు ద్వారా సరఫరా చేయించుకోలేదా అన్నారు. వైసిపి పార్టీలో కాపు సామాజిక వర్గం ఫోటోలకే పరిమితం కానీ ఏ పదవులు ఇవ్వరన్నారు. టిడిపిలో గౌరవం లేక బయటకు వెళ్లానని పోలిశెట్టి శ్రీనివాసులు అన్నాడని ఆయనకు టిడిపి పార్టీలో అత్యంత గౌరవం ఇచ్చిందన్నారు. బందారు మహేష్‌నాయుడు కూడా మాట్లాడాడని తక్కువ వయసులో మూడు పార్టీలు మారడమే కాకుండా ఏ పార్టీలో వున్నాడో కూడా తెలియదన్నారు. ఇటీవల జనసేనలో సభ్యత్వం తీసుకున్న సభ్యత్వ నమోదు బ్రోచర్‌ని కూడా మలిశెట్టి చూపించారు. నువ్వు ఇంతకీ వైసిపినా, జనసేన పార్టీనా తెలుసుకోవాలన్నారు. నన్ను విమర్శించే స్థాయి నీకు లేదన్నారు. నేను అన్న మాటలకు వైసిపి నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కాపు నేతలు పాల్గొన్నారు.

## మాజీ టి.డి.పి మంత్రుల సమావేశం



**మనుబోలు,సెప్టంబర్30,ప్రభాతవార్తః**స్దానిక కోర్టురోడ్‌వద్ద శనివారం ఉదయం మాజీ తెలుగుదేశంపార్టీ మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి,ఆనం రామనారాయణరెడ్డి,కంభంపాటి విజయరామిరెడ్డి పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు.గూడూరు మాజీ ఎం.ఎల్.ఎ పాశం సనీల్‌కుమార్,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చెంచల్‌బాబుయాదవ్,పెళ్ళకూరు శ్రీనివాసులరెడ్డి,పనబాక కృష్ణయ్య సమావేశమ య్యా రు.చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగ మరోరెండు రోజులపాటు జరుగనున్న నిరసన కార్యక్రమాలగూర్చి చర్చించారు.మోతమ్రోగిద్దా నిరసన కార్యక్రమం...మండలంలో టి.డి.పి నాయకులు శని వారం రాత్రి చంద్రబాబునాయుడు అరెస్ట్‌కు నిరసనగ అన్ని గ్రామలలో మోతమ్రోగించారు.పార్టీ నాయకులు గాలి రామకృష్ణారెడ్డి,పచ్చిపాల రామిరెడ్డి, కలికి రమేష్‌రెడ్డి,చేరెడ్డి కోదండరామిరెడ్డి,నూనె లక్ష్మయ్య ,వెంకటరమణారెడ్డి,మహేంద్ర,బసిరెడ్డి సునీల్‌రెడ్డి,పలగాని బాబిరెడ్డి,మహేంద్ర,చిట్టిబాబు,చెన్నూరు సుదీర్‌రెడ్డి,సర్వేపల్లి శివకుమార్,తదితర నాయకులు నిరసన వ్యక్తంచేశారు.రుల ఆద్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది.

## దరువు మోతతో దద్దరిల్లిన కోవూరు



**కోవూరు, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా కోవూరులోని రిలే నిరాహార దీక్ష శిబిరం వద్ద మాజీ శాసనసభ్యుడు పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో మోత మోగిద్దాం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వైసీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని, అందుకే ఎటువంటి మచ్చ లేని చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసు బనాయించి జైల్లో పెట్టారన్నారు. లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ద్వారా ప్రభుత్వంలో ప్రకంపనలు బయలుదేరాయని, అందుకే లోకేష్‌ను కూడా ఈ కేసులో అరెస్టు చేసేందుకు ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. రాష్ట్రంలోని ప్రజానీకం ఈ ప్రభుత్వం చేస్తున్న దుశ్చర్యలను ఒక కంట కనిపెడుతూనే ఉన్నారన్నారు. ఈ రాష్ట్రాన్ని ఇంత దుర్మార్గంగా పరిపాలిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు ఛీకొట్టే రోజు దగ్గరలోనే ఉందన్నారు. సైకో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తన పైశాచిక ఆనందం కోసం రాష్ట్రాన్ని పూర్తిగా బలి చేస్తున్నారని పోలంరెడ్డి ధ్వజమెత్తారు. ఎవరెన్ని కేసులు పెట్టినా చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం పల్లాలపై దరువు మోత మోగించి ఈ దీక్షను ఘనంగా విరమించారు. ఈ కార్యక్రమంలో అమరేంద్రరెడ్డి,, అశోక్‌కుమార్, లేగుంటపాడు సర్పంచ్ రాజగోపాల్‌రెడ్డి, శ్రీకర్‌రెడ్డి, లక్ష్మీనరసారెడ్డి, వీరేంద్ర నాయుడు, నాటకరాణి వెంకట్, మహేష్, ఎంపీ శేషయ్య, టవి కుమార్, బాల రవి, ఎంపీటీసీ సభ్యులు సునీల్‌రెడ్డి, వై. నాగరాజు, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ పెంచలయ్య, మాజీ ఉప సర్పంచ్ అశోక్‌కుమార్,, మురళి,, విజయ్‌బాబు, నాగేశ్వరరావు, మల్లికార్జున్‌రెడ్డి, రమేష్‌యాదవ్, వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష



**తోటపల్లిగూడూరు, సెప్టెంబరు 30, ప్రభాతవార్త** జిల్లా పరిషత్ హైస్కూల్‌లో శనివారం ఇసుకపాలెం సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు నిర్వహించారు. ఈ పరిధిలోని పాపిరెడ్డిపాలెం, కోవెరపాలెం గ్రామాల నుంచి అధిక సంఖ్యలో చికిత్స పొందేందుకు స్థానికులు తరలివచ్చారు. వరిగొండ పీహెచ్‌సీ ఆరోగ్య సిబ్బంది వచ్చిన వారికి వివిధ రకాల పరీక్షలు నిర్వహించి తగిన సూచనలు చేసి మందులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో వైకాపా అధికార ప్రతినిధి తల మంచి సురేంద్రబాబు, మండల వైసీపీ అధ్యక్షులు ఉప్పల శంకరయ్య గౌడ్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష ముఖ్యమంత్రి దూరదృష్టి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నియోజకవర్గంలో చేస్తున్న కృషి తదితర అభివృద్ధి వారు ఇరువురు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉప్పల స్వర్ణలత, స్థానిక సర్పంచ్ ఇంగిరాల చైతన్య కుమార్, ఎంపీటీసీ రాయపు సీనయ్య, తానే తిరుపతయ్య, పాకం ప్రవీణ్, ఎంపీటీ సంధ్యారాణి, తిరువళ్లూరు ఈశ్వరయ్య, ఆరోగ్య సురక్ష సర్వే వైద్య సిబ్బంది, తహశీల్దార్ లావణ్య, ఎంపీడీఓ హేమలత, ఈవోపీఆర్డీ నారాయణరెడ్డి, పాఠశాల, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీకోటేశ్వరస్వామి వేణుగోపాల స్వామి ఆలయ భూములు బహిరంగ వేలం



**తోటపల్లిగూడూరు, సెప్టెంబరు 30, ప్రభాతవార్త** మండలంలోని కోడూరు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ కోటేశ్వర స్వామి, శ్రీ గోపాలకృష్ణ స్వామి దేవస్థానాల మాగాణి భూముల బహిరంగ కౌలు వేలం పాటలు శని వారం దేవస్థానం కార్యనిర్వహణాధికారి బండి శాంతయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. శ్రీ కోటేశ్వరస్వామి దేవస్థానం భూములు 7 ఎకరాల 88 సెంట్లకు గాను పాటదారులు లక్ష 22వేలకు తీసుకున్నారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఆదాయం కొంత పెరిగిందన్నారు. ఇదే విధంగా శ్రీ గోపాలకృష్ణ స్వామి భూములు 6 ఎకరాల 80 సెంట్లుకు గాను, పాట దారులు లక్ష 51 వేలకు పాడటంతో గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం 40 వేలు ఆదాయం వచ్చినట్లు ఈవో తెలిపారు. ఈ వేలం పాటలో దేవస్థానం ఇన్‌స్పెక్టర్ సుధీర్, అర్చకులు బండారం మణికంఠ స్వామి, మాచవోలు వేణుగోపాల్ స్వామి, కౌలు రైతులు పాల్గొన్నారు.

## బాహ్మణక్రాకలో జగనన్న ఆరోగ్యసురక్ష



**జలదంకి,సెప్టంబర్30.ప్రభాతవార్తః**జలదంకి మండలం బ్రాహ్మణక్రాకలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు స్దానిక బిట్1 సచివాలయ ప్రాంగణంలో చేపట్టిన సురక్షలో ప్రజారోగ్యంపై అధికారులు ప్రత్యేకఫోకస్ పెట్టారు.పలుగ్రామాల పరిధిలోని రోగులు పెద్దసంఖ్యలో తరలివచ్చి ఆరోగ్య పరీక్ష లు చేయించుకున్నారు.ఈసందర్భంగ రోగులకు ఇబ్బందులు కలగకుండ ప్రత్యేకజాగ్రత్తలు తీసుకు న్నా రు.కౌంటర్లు ఏర్పాటుచేసి ఆయా కన్సల్‌టింగ్ డాక్టర్లు పరీక్షలు నిర్వహించారు.కంటి సంబందిత,ఇతరత్రా రోగనిర్దారణ పరీక్షలు చేశారు.అవసరమైన మందులు ఉచితంగ అందజేశారు.మొత్తం 598 మంది రోగులు పాల్గొన్నారని ల్యాబ్ టెస్టలు156,స్పాట్ రిజిస్ట్రేషన్‌లు 136చేసినట్లు ఎం.పి.డి.ఒ శ్రీధర్ తెలియజేశా దు.ఈ కార్యక్రమంలో తహసిల్‌దార్ పద్మావతి,తదితర మండల అదికారులు జట్.పి.టి.సి మేదరమెట్ల శివలీలమ్మ పాల్గొన్నారు.

## సురక్షలో మొఖంచాటేసిన ప్రజాప్రతినిదులు

**జలదంకి,సెప్టంబర్30.ప్రభాతవార్తః**పేదల ఆరోగ్య పరిరక్షణకు వైద్యసేవలు అందించే క్రమంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగ చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిభిరంలో ప్రజాప్రతినిధులతోపాటు వై.సి.పి నేతలు ముఖం చాటేయడం మండలంలో చర్చనియాంశమైంది.క్యాంపెన్ లో ప్రజాప్రతినిధులు తప్పకపాల్గొనాల్సి వుండగ ఒక్క జట్.పి.టి.సి మేదరమెట్ల శివలీలమ్మ తప్ప మిగతావారు అటువైపుకూడా కన్నెత్తి చూడకపోవడం గమనార్హం.నేతల దుమ్మాపై పలురకాల ఊహాగానాలు ఊపందుకున్నాయి. అదికారపార్టీలో నేతలమద్య నెలకొన్న వర్గపోరుప్రదానకారణంగ చెప్పుకుంటున్నారు.మండలంలో పార్టీ కన్వీనర్ వర్సెస్ ఇతరనేతలు విడిపోయి ఇటీవల ఇకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకోవడం వంటి వాటితో పొలిటికల్ హీట్ పెరిగిపోయింది.కన్వీనర్ విషయంలో తాడోపేడో తేలిన అనంతరమే మనమూ కదులదాం అన్న దోరణిలో వై.సి.పినేతలు భీష్మించుకోవడం కార్యకర్తలకు కూడా ఆదిశలోనే ఆదేశాలు ఇవ్వడం వంటివి జరిగాయని ఫలితంగానే ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొనలేదన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.అయితే ఎన్ని విభేదాలు వున్నా మిగతావారి సంగతి అటుంచితే కనీసం కన్వీనర్ అయినా అదికారిక ప్రోగ్రామ్‌లో పాల్గొని ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ది కార్యక్రమాలగూర్చి ప్రజలకు వివరించాల్సిన భాద్యత వుందని వేలెత్తిచూపిస్తున్నారు.ఎన్నికలవేళ అదికారపార్టీనేతలు ఈవిదమైన పోకడలతో ఎవరికివారుగ వుండడం పార్టీకి ఏవిదంగాను మేలుచేయదని పలువురు విశ్లేషించుకోవడం ఇక్కడ కనిపిస్తుంది. పలువురు ఈసందర్భంగ వేలెత్తి చూపిస్తున్నారు.

## జలదంకిలో మోతమోగించిన టి.డి.పి దప్పు కళాకారులు



జలదంకి,సెప్టంబర్30,ప్రభాతవార్తఃతెలుగుదేశంపార్టీ జాతీయ అద్యక్షుడు నారాచంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగ మండల కేంద్రమైన జలదంకిలో అపార్టీ దప్పు కళాకారుల మోతమోగించారు.స్దానిక అరుందతీవాడలో పార్టీ ఐ.టి.డి.పి మండల అద్యక్షుడు ఏగూరి రఘు ఆద్వర్యంలో ఈనిరసన చేపట్టారు.ఈసందర్భంగ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరెస్ట్‌ను ఖండించారు.ఈకార్యక్రమంలో చెరుకూరు మహదేవ,పోతిపోగు బెన్ని,జలదంకి మాల్యాద్రి,చిన్న,మాల్యాద్రి,పోలయ్య తదితర దప్పు కళాకారులు పాల్గొన్నారు.

## మోత మోగించిన పెళ్ళకూరు



**నెల్లూరు సెప్టెంబర్ 30, ప్రభాతవార్త-వైద్యం** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసిస్తూ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు శనివారం రాత్రి 7గంటల నుండి 7గంటల 5నిమిషాల వరకు మోత మోగిద్దాం కార్యక్రమాన్ని రాష్ట పార్టీ కార్యదర్శి పెళ్ళకూరు శ్రీనివాసులురెడ్డి నగరంలోని మాగుంటలేఅవుట్‌లోని ఉన్న ఆయన నివాసం వద్ద మద్దతుదారులతో విజిల్స్ వేస్తూ మోత మోగిద్దాం కార్యక్రమాన్ని నిర్వహించారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య సేవలు ఉపయోగించుకోండి



**బిట్రగుంట, సెప్టెంబరు 30 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య సేవల్ని సద్వినియోగం చేసుకోవాలని బోగోలు ఎంపిపి మేకల సుజాత చెప్పారు. మండలంలోని జక్కేపల్లిగూడూరు సచివాలయ పరిధిలో ఎబికండ్రిక నందు శనివారం జెడ్పీటీసీ మద్దిబోయిన కీర్తన, మండల వైసిపి మద్దిబోయిన వీరరఘుతో కలిసి జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి పేదవాడికి మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందన్నారు. ఈ వైద్య శిబిరంలో 13 కౌంటర్లను ఏర్పాటు చేసి వారికి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు పర్యవేక్షణలో అంగన్‌వాడీ కార్యకర్తలు, సూపర్‌వైజర్లు, వైద్యులు డాక్టర్ ప్రవీణ్‌కుమార్, సీమాతబాసు, నెల్లూరు నుండి వచ్చిన ఇద్దరు వైద్య నిపుణులు, ప్రజాప్రతినిధులు, వైసిపి నేతలు ఉప్పాల మాచర్ల, మేకల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## వారాహి నాలుగో విడత పోస్టర్ అవిష్కరణ

**వెంకటాచలం సెప్టెంబర్ 30 ప్రభాతవార్త** మండల పరిదిలోని సర్వేపల్లి గ్రామంలోని జనసేన పార్టీ కార్యలయంలో సర్వేపల్లి జనసేన నాయకుడు బోబ్బేపల్లి సురేష్‌నాయడువారాహి నాలుగోవిడత విజయ యాత్ర పోస్టర్లను అవిష్కరించారు. జూన్ 16 నుంచి మొదట విడత ప్రారంభించిన పవన్ కళ్యాణ్9 నియోజకవర్గాలు పూర్తి చేయటం జరిగిందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అవనీతి గురించి ప్రజలకు పవన్ కళ్యాణ్ వివరిస్తారన్నారు. రాష్ట్రలో మార్పు కోసం జనసేన ప్రజలకు చైతన్య చేస్తుందన్నారు. ఈకార్యక్రములో పినిశెట్టి మల్లికార్జున చిరంజీవి, ఖాజా రహమతుల్లా, పవన్, అశోక్, తదితరులు పాల్గోన్నారు.

## రైతు పాలిట శాపంగా మారిన రోడ్డు నిర్మాణం

**వరికుంటపాడు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :** ఎన్నో సంవత్సరాలుగా తమ కుటుంబానికి ఆసరాగా నిలుస్తు ఉన్న పంట భూమి కి రోడ్డు నిర్మాణం పేరిట కాంట్రాక్టర్ నిర్లక్ష్యం తోడుకావడంతో నీరు అందించే పైపు లైను ద్వంసం చేయడం తో పంట ఎండిపోయిన ఘటన మండల పరిధిలోని తూర్పు బోయమడుగుల గ్రామంలో చోటు చేసుకుంది. రైతు తెలిపిన వివరాల మేరకు వరికుంటపాడు నుండి జి.కొండారెడ్డిపల్లి వరకు సాగుతున్న రోడ్డు నిర్మాణ పనులు వలన తూర్పు బోయమడుగుల పిల్లా పేరు వాగు వద్ద రైతులు చల్లకోలుసు



కొండయ్య, చల్లకొలుసు చినమాలకొండయ్య కు చెందిన భూమికి పిల్లా పేరు వాగు నుండి పైపుల ద్వారా వచ్చేనీటితో పంటలు పండించుకుంటుండగా, రోడ్డు పనుల వలన తమ నీటి పైపులు ద్వంసం చేశారనీ, అలాగే పనులు జరగనీ చోట ఉన్న పైపులను సైతం ద్వంసం చేశారనీ, ఇదేమిటి అడిగితే కుంటి సాకులు చెబుతూ, కాలం గడుపుతున్నారనీ, దీనీ వలన సాగులో ఉన్న పంట సైతం ఎండి పోయిందని తమ భాధను వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ ను తమ కు న్యాయం చేయాలనీ అడిగితే నీ ఇష్టం వచ్చినట్లు చేసుకో, ఆ పైపులను నేను పగలకొట్టలేదు, కూలీలు పగలకొట్టారు వారినీ అడుక్కోపో అంటూ నిర్లక్ష్య సమాధానం చెప్పడంపై, దురుసుగా మాట్లాడంతో రైతులకు ఏమి చేయాలో దిక్కు తోచడం లేదనీ వారు రైతులు వాపోతున్నారు. తమ పైపులను ద్వంసం చేసిన కాంట్రాక్టర్ పై రైతు పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు ప్రయాత్నాలు సాగిస్తున్నారు. ఏది ఏమైన కాంట్రాక్టర్ నిర్లక్ష్యనీకి రైతు బలి అవ్వడం ప్రశ్నార్ధకం.

## బొట్టుపెట్టి మోత మోగిద్దాం రండి పిలుపునిచ్చిన సుజాతరావు



**నెల్లూరు సెప్టెంబర్ 30, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా నారా బ్రాహ్మణి మోత మోగిద్దాం రండి పిలుపుమేరకు 47వ డివిజను మాజీ కార్పొరేటర్ ధర్మవరం సుజాతరావు ఇంటింటికి వెళ్ళి మహిళలకు బొట్టుపెట్టి, విజిల్స్ ఇచ్చి సాయంత్రం 7గంటల నుండి 7గంటల 5నిమిషాల వరకు మోత మోగించి చంద్రబాబుకి మద్ధతును ఇవ్వాలని పిలుపునిచ్చారు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన ఆర్ధిక ఉగ్రవాది జగన్ కావాలనే చంద్రబాబుని జైలు పాలుచేశాడని ఆరోపించారు. బెయిలుపై విడుదలై జగన్ బయట తిరుగుతూ ఎలాంటి అవినీతికి పాల్పడని చంద్రబాబుని జైలు పెట్టించాడని ఆమె మండిపడ్డారు. న్యాయస్థానాలనే తప్పుదోవ పట్టించే స్థాయికి జగన్ పాల్పడాడని ఆరోపించారు. తప్పుడు కేసులను బనాయిస్తున్న జగన్ ప్రజాగ్రహం ఎలా ఉంటుందో రుచి చూడవలసివస్తుందన్నారు. వజ్రావతమ్మ, సాదాన సరోజనమ్మ, పద్మాబాయి, హేమలత, పవిత్ర భారీసంఖ్యలో పాల్గొన్నారు.

## బీజేపీ మండలశాఖాధ్యక్షుడుగా నాగేంద్రసింగ్

**నెల్లూరు సెప్టెంబర్ 30, ప్రభాతవార్త-వైద్యం** భారతీయ జనతా పార్టీ మూలాపేట మండల శాఖాధ్యక్షుడుగా అల్లూరు నాగేంద్రసింగ్‌ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మూలాపేటలోని మూలాపేటలో ఉన్న భారతీయ జనతా పార్టీ నమామి గంగే రాష్ట్ర ప్రముఖ్ మిడతల రమేష్ నివాసంలో బీజేపీ మూలాపేట మండలం ఐదు వార్డులకి సంబంధించిన సమావేశం జరిగింది. ఆ సమావేశంలో నాగేంద్ర సింగ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పలువురు బీజేపీ నేతలు సింగ్‌ను సన్మానించారు.



## చిన్నారులకు ప్రత్యేక ఆరోగ్య పరీక్షలు

**మోడేగుంట(కోవూరు), సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** కోవూరు మండలం మోడేగుంట గ్రామంలోని పూర్వ ప్రాథమిక పాఠశాలలో విద్యా బుద్దులు అందుతున్న చిన్నారులకు శనివారం గ్రామంలోని వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లో ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ రవిబాబు మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ పట్ల అంగన్‌వాడీ కార్య కర్తలు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రతి చిన్నారి యొక్క వయస్సుకు తగ్గట్టుగా బరువు, ఎత్తు తప్పక ఉండేలా తగు చర్యలు తీసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు ప్రాజెక్టు సీడీపీవో జ్యోతి, సూపర్‌వైజర్లు రాధిక, ప్రమీల, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు ఉన్నారు.



## రెట్టింపు ఉత్సాహంతో చంద్రబాబు సీఎంని చేస్తాం



**నెల్లూరు సెప్టెంబర్ 30, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని అరెస్టు చేసి జైలుకు పంపినా, టీడీపీ నాయకులు, కార్యకర్తలను ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా రెట్టింపు ఉత్సాహంతో ఆయనని సీఎంని చేస్తామని తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ నాయకుడు వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి పేర్కొన్నారు. చంద్రబాబునాయుడుకు మద్దతు తెలుపుతూ శనివారం మోత మోగిద్దాం కార్యక్రమంలో భాగంగా పట్టాభిరామిరెడ్డి ఆధ్వర్యంలో ఆయన నివాసంలో మోత మోగిద్దాం కార్యక్రమాన్ని నిర్వహించారు.

## వైద్య రంగంలో విప్లవాత్మకమైన మార్పుకు శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి



**కోవూరు, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వైద్య రంగంలో విప్లవాత్మకమైన మార్పుకు శ్రీకారం చుట్టి ప్రజల ముంగిటికే వైద్య సేవలు అందించేలా ప్రత్యేక దృష్టి సారించి ప్రజల హృదయాల్లో ఆయన కొలువైయ్యారని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు డి. నిరంజన్‌బాబురెడ్డి తెలిపారు. కోవూరు మండలం మోడేగుంట గ్రామ సచివాలయ ప్రాంగణంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న రాజశేఖర్‌రెడ్డి ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్ సేవలను ప్రవేశపెట్టి నూతన మార్పుకు శ్రీకారం చుడితే.. ఈ ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన జగన్‌మోహన్‌రెడ్డి మరో అడుగు ముందుకు వేసి వైఎస్సార్ హెల్త్ క్లినిక్, 104 , అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యసేవలు అందించేలా చొరవ తీసుకున్నారన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి మేదస్సు నుంచి మరో నూతన పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. ఈ జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా పేద ప్రజలకు ఒక్క రూపాయి కూడా ఖర్చు లేకుండా ఏడు రకాల పరీక్షలు స్పెషలిస్ట్ డాక్టర్లచే వైద్య సేవలు అందించేలా చర్యలు చేపట్టారన్నారు. గత ప్రభుత్వంలో ప్రభుత్వ ఆస్పత్రులు ఆశించిన మేర మందులు లేక సక్రమంగా వైద్యులు లేక ఆశించిన మేర వైద్యసేవలు అందేవి కావన్నారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో సైతం ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యసేవలు అందించాలన్న ప్రధాన ఉద్దేశంతో ఇటువంటి పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ చిన్న గ్రామమైన మోడేగుంటలో కూడా ఇంత పెద్దఎత్తున ప్రజలు వచ్చి వైద్యసేవలు పొందుతున్నారంటే ఇది ఒక చరిత్రే అన్నారు. రానున్న ఎన్నికల్లో మరలా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని, కోవూరు ఎమ్మెల్యేగా ప్రసన్నకుమార్‌రెడ్డిని గెలిపించుకుంటామని ఇప్పటికే ప్రజానీకం నిర్ణయించుకున్నారన్నారు. కార్పొరేట్ స్థాయి వైద్యసేవలను ప్రజల ముంగిటికే అందజేసిన ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకటరమణారెడ్డి, ఎంపీపీ టి. పార్వతి, జెడ్పీటీసీ సభ్యురాలు కె. శ్రీలత, పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి, తహసీల్దార్ పద్మజ, ఎంపీడీవో శ్రీహరి, సీడీపీవో జ్యోతిలు పలు సూచనలు చేశారు. అనంతరం వృద్ధులకు కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ రవిబాబు, డాక్టర్ ఇర్ఫాన్, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు ఉన్నారు.

## కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష




**కోవూరు, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** కోవూరు ఆర్‌అండ్‌బీ అతిథి గృహ సమీపంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిసూనత కోవూరు టీడీపీ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు శనివారం 18వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు జైలు నుంచి విడుదలయ్యే వరకు ఈ నిరాహార దీక్షలు నిరాటంకంగా కొనసాగుతాయన్నారు. ప్రజల్లో టీడీపీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ఈ దుష్ట ప్రభుత్వం దొంగ కేసులను బనాయించిందన్నారు. ఎవరెన్ని నాటకాలు వేసినా రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. శనివారం దీక్షలో అమరేంద్రరెడ్డి, సీహెచ్ పెంచలయ్య, అశోక్‌కుమార్, లేగుంటపాడు సర్పంచ్ రాజగోపాల్‌రెడ్డి, శ్రీకర్‌రెడ్డి, లక్ష్మీనరసారెడ్డి, వీరేంద్ర నాయుడు, నాటకరాణి వెంకట్, మహేష్, ఎంవీ శేషయ్య, టవి కుమార్, బాల రవి, తదితరులు ఉన్నారు.

## పౌష్టికాహారంపై గర్భవతుల్లో మరింత అవగాహన పెంచాలి



**కోవూరు, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లో గర్భవతులు, బాలింతలకు పౌష్టికాహారంపై మరింత అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో జ్యోతి తెలిపారు. కోవూరులోని ప్రాజెక్టు కార్యాలయంలో శనివారం పోషకాహార మాసోత్సవాలు ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భవతుల్లో పౌష్టికాహారం లోపం వలన కాన్పు కష్టమవడం కాకుండా పుట్టే బిడ్డలు కూడా అనారోగ్యంతో పుట్టే పరిస్థితి ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని గర్భవతులు తప్పనిసరిగా ఆకుకూరలు, పాలు, గుడ్లు తీసుకోవడమే కాకుండా అంగన్‌వాడీ కేంద్రాలు అందించే వైఎస్సార్ ఆరోగ్య పోషకాహార కిట్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం గ్రామాల్లో చౌకగా లభించే పౌష్టికాహారంపై గర్భవతులకు, బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు ఉన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి




**ముత్తుకూరు, సెప్టెంబర్30, ప్రభాతవార్త** పేద ప్రజలకు వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని సద్వినియోగంచేసుకోవాలని పంటపాలెం సర్పంచ్ ఆలపాక సీనయ్య అన్నారు. మండలంలో శనివారం పంటపాలెం పంచాయతీలో మెడికల్ క్యాంపు నిర్వహించాలి. ఈ క్యాంపులో పాల్గొని ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సేవ చేసేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రైవేటు హాస్పిటల్‌కి వెళ్లి వేలుఖర్చు దుబారా కాకుండా ఆయా గ్రామాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి వాలంటరీ ఇంటింటికి వెళ్లి వారి కుటుంబంలో ఆరోగ్య పరిస్థితులు తెలుసుకుని వారినందరిని మెడికల్ క్యాంపు దగ్గర తీసుకుని వచ్చి మందులు ఇచ్చేంతవరకు ఉంచి చూసి పంపించడం వాలంటీర్ల కీలకపాత్ర వహిస్తున్నారన్నారు. ప్రభుత్వ హాస్పిటల్‌లోని అధునాతన సాంకేతిక పరిజ్ఞానం గత పరికరాలు ఉన్నాయని, ఏమైనా ఇబ్బందులు వస్తే ప్రభుత్వాసులకు చూపించుకోవాలని ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి డబ్బులు ఖర్చు చేసుకోకూడదని ఆయన తెలిపారు. ఈ క్యాంపులో డాక్టర్ వినీల, డాక్టర్ కృష్ణ చైతన్య, డాక్టర్ హీరా, డాక్టర్ చందన ప్రియా తదితరులు పాల్గొన్నారు.

సర్వేపల్లి నియోజకవర్గంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రం....... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం శనివారం ఉదయం 9గంటలకు సర్వే పల్లి నియోజకవర్గంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఎంపీడీవో లక్ష్మణ్‌కుమార్ దగ్గరుండి పరిశీలించారు. సర్వేపల్లి నియోజకవర్గంలోని పంటపాలెం సచివాలయాన్ని సందర్శించి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గండవరంసుగుణ, సచివాలయ కన్వీనర్ రావుల వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

## పేదలకు ఉచితంగా మెరుగైన వైద్యసేవలే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యం



**గోనుపల్లి(రాపూరు), సెప్టంబరు30ప్రభాతవార్త** రాష్టంలోని పేద ప్రజలకు ఉచితంగా మెరుగైన వైద్యసేవలు అందించమే జగనన్న ఆరోగ్య సురక్ష ముఖ్యలక్ష్యమని రాపూరు మండల వైయస్ఆర్‌సిపి కన్వినర్ పాపకన్నుదయాకర్ రెడ్డి తెలిపారు. రాపూరు మండలంలోనిగోనుపల్లి సచివాలయం పరిధిలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన పెంచలకోన దేవస్ధానం మాజీ చైర్మన్ నెల్లూరు రవీంద్రా రెడ్డితో కలసి ప్రారంబించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్టంలోనిప్రజలకు నాణ్యమైన వైద్యం అందించే ముఖ్య ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఈ పథకాన్ని ప్రవేశ పెట్టినట్లు ఆయన తెలిపారు. ఈ పథకంలో భాగంగా ముందుగా ఆరోగ్య కార్యకర్తలు గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి వారికి ఆ ఇంటిలోని వారికి వైధ్య పరిక్షలను నిర్వహించడం జరిగిందన్నారు. అక్కడ వైద్యుల సేవలుఅవసరమైన వారిని గుర్తించి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో బాగంగా వారి గ్రామానికే నిపుణులైన వైద్యులువచ్చి పరిక్షలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాపూరు క్లస్టర్ వైధ్యశాల ఇన్‌చార్జ్ డాక్టర్ జి.నర్మదా దేవి, డాక్టర్ రేష్మ, వేపినాపి పిహెచ్‌సి వైద్యధాకారి డాక్టర్ సూర్యధర్మేంద్ర, జెసిఎస్ మండల ఇన్‌చార్జ దందోలు లక్ష్మీనారాయణ రెడ్డి, గ్రామ సర్పంచ్ గోతాటి నారాయణమ్మ, వైసిపి నాయకులు మాజీ సర్పంచ్ నెల్లూరు శివకుమార్ రెడ్డి, దుగ్గిరెడ్డినారసింహా రెడ్డి తదితరులున్నారు.

## చంద్రబాబును అక్రమ అరెస్ట్ చేశారంటూ ప్రజల వద్దకు టీడిపి



**పులిగిలపాడు(రాపూరు), సెప్టంబరు30ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ జాతియ ఆధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమంగా అరెస్ట్ చేశారంటూ శనివారం తెలుగుదేశం పార్టీ నాయులు రాపూరు మండలంలోని పులిగిలపాడు గ్రామంలో ఇంటింటికితిరిగి చంద్రబాబుకు మద్దతుగా నిలవాలంటూ ప్రచారం నిర్వహించారు. మండల తెలుగుదేశం పార్టీ ఆధ్యక్షుడు దందోలు వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో వెంకటగిరి మాజీ ఏమ్మేల్యే కురుగోండ్ల రామకృష్ణ ఆదేశాలతో నిర్వహించి ఈ కార్యక్రమంలో పార్టీనాయుకులు ప్రతి ఇంటికి వెల్లి చంద్రబాబు నాయుడును కక్ష పూరితంగా ఆధికార వైసిపి అరెస్ట్ చేసినట్లు ఈ పరిస్థితులలోచంద్రబాబుకు ప్రతి ఒక్కరు మద్దతుగా నిలవాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ 4 ఇన్‌చార్జ్ నువ్వుల శివరామకృష్ణ, బూత్ కన్వినర్ చంద్ర, రమణయ్య, జయరామి రెడ్డి, వెంకటేశ్వర్లు, పెద్ద ఎత్తున గ్రామ నాయకులు వున్నారు.

## బుచ్చిలో మోత మోగించిన టిడిపి నాయకులు



**బుచ్చి సెప్టెంబర్ 30 ప్రభాతవార్త** టిడిపి రాష్ట్ర కమీటి పిలుపుమేరకు నారాబ్రహ్మణి ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు నిరసిస్తు బుచ్చిరెడ్డిపాళెంలో మోత మ్రోగించే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పార్టీనాయకులు బత్తల హరికృష్ణా, వింజం రామానాయుడు, దుగ్గిశెట్టి హరినాద్, వింజం మహేష్‌నాయుడు తెలిపారు. గాంధీ బొమ్మ వద్ద పేట్లు, డ్రమ్ములు, పికిలీలతో శబ్దాలు చేస్తు నిరసన వ్యక్తం చేశారు. సైకో పాలన పోవాలి, సైకిల్ రావాలంటు పెద్దపెద్దగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపినాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు చేసిందేమిటో చెప్పాలి



**కావలి, సెప్టెంబరు 30 ప్రభాతవార్త** వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు చేసిందేమిటో చెప్పాలని తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు డిమాండ్ చేశారు. టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా మాలేపాటి ఆధ్వర్యంలో కావలి టిడిపి కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్షలు శనివారం నాటికి 17వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలో టిడిపి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మాలేపాటి కూర్చున్నారు. ఈ సందర్భంగా మాలేపాటి సుబ్బానాయుడు మాట్లాడారు పేద ప్రజలను అంధకారంలోకి నెట్టిన ఏకైక ప్రభుత్వం వైసిపి ప్రభుత్వమని ధ్వజమెత్తారు. ఈ రోజుకు చంద్రబాబునాయుడుని 22 రోజులుగా జైలులో వుంచారని తెలిపారు. ఆయన అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ తాము 17 రోజులుగా శాంతియుతంగా రిలేనిరాహారదీక్షలు చేస్తున్నామన్నారు. ఆయనకు జైలులో మంచి వసతులు కూడా కల్పించకుండా కక్ష సాధింపుతో ఈ ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. ఇటువంటి కక్ష సాధింపు సియంని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు ఇప్పటి వరకు చూడలేదని ఇకపై కూడా చూడబోరన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను ప్రజలందరూ గమనిస్తున్నారని రాబోయే 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించడం ఖాయమని చెప్పారు. టిడిపి నాయకులు బొట్లగుంట శ్రీహరినాయుడు, జ్యోతిబాబురావు, అన్నపూర్ణ శ్రీను, చవల రామకృష్ణ, దావులూరి దేవకుమార్ మాదిగ, తదితర టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అవగాహన సదస్సులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి




**కోవూరు, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు కళాశాలలో నిర్వ హిస్తున్న అవగాహన సదస్సులను ఇంజనీరింగ్ విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ అన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ సీఎస్ఈ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణా శిబిరాలు శనివారం ముగిశాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్‌లో వస్తున్న నూతన సాంకేతిక పద్దతులు, మార్పులపై విద్యార్థులు మరింత అవగాహన చేసుకోవాలన్నారు. ఇటువంటి సదస్సులను విద్యార్థుల కొరకు తమ కళాశాలలో తరచుగా నిర్వహిస్తూనే ఉన్నామన్నారు. సీఎస్ఈ విభాగాధిపతి వి. గాయత్రి, ఐపీసీ విభాగాధిపతి డాక్టర్ చంద్రపాణి, సమన్వయకర్త ఎస్. శివ నాగమణి, డీవీహెచ్ వేణుకుమార్, అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

## నేడు ఐసిడిఎస్ పిడి కార్యాలయంలో శ్రమదానం



**నెల్లూరుటౌన్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:** అక్టోబరు 2న గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛత హై సేవ - 2023 కార్యక్రమంలో భాగంగా అక్టోబర్ 1న ఆదివారం పరిశుభ్రత కోసం ఒక గంట శ్రమదాన కార్యక్రమం కేంద్ర ప్రభుత్వ అధికారిక ఆదేశానుసారం జిల్లా ఐసిడిఎస్ పిడి పరిధిలోని కార్యాలయాల్లో సిబ్బంది హాజరు కావలసినదిగా నెల్లూరు జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ కె.హేన సుజన కోరారు. శనివారం సాయంత్రం జిల్లా కేంద్రం నెల్లూరులోని తన కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ శిశు సంక్షేమ కార్యాల యం, బాలసదనం, శిశుగృహ, వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్, ఐసీడీయస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కార్యాలయం సిబ్బంది ఆదివారం ఉదయం 9 గంటలకు అయా కార్యాలయలో శ్రమదానం కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా సుచించారు.. ప్రతి ఒక్క సిబ్బంది తప్పనిసరిగా ఈ శ్రమదానం కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసేందుకు సహకరించాల్సిందిగా ఆమె విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్‌కి శ్రీ వివేకానంద స్కూల్ విద్యార్థులు



**బుచ్చి సెప్టెంబర్ 30 ప్రభాతవార్త** రాష్ట్ర స్థాయికి స్కూల్ గేమ్స్ పెడరేషన్ నందు బుచ్చిరెడ్డిపాళెం శ్రీవివేకానంద ఇంగ్లీషు మీడియం స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. నెల్లూరులోని ఏసి సుబ్బారెడ్డి స్టేడియం నందు జరగనున్న వివిధ క్రీడా పోటీల యందు ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయికి ఎంపికైయ్యారు. అండర్ 14 అర్చరి యువనరసింహ, అండర్ 14 ఖోఖో వరుణ్‌తేజా, అండర్ 14 త్రోబాల్ జయపాల్, అండర్ 14కబడ్డీ షాబిల్ అహ్మద్, రామచంణ్ అండర్ 17 యోగా సిరిచందన రాష్ట్రస్థాయిలో ఎంపిక అయ్యారు. శ్రీవివేకానంద ఇంగ్లీషు మీడియం విద్యా సంస్థ స్థాపకులు రామసుబ్బారెరడ్డి, సిబిఎస్సి ప్రధానోపాధ్యాయురాలు హన్వితారెడ్డి, ఎ.ఐ సుజాత, ఇతర ఉపాధ్యాయ బృందం అభినించారు.

## యర్రంరెడ్డిని సన్మానించిన అభిమానులు



**బుచ్చి సెప్టెంబర్ 30 ప్రభాతవార్త** వైసిపి నాయకులు యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డిని, వవ్వేరు బ్యాంకు త్రిసభ్య కమిటి సభ్యులు జయరామిరెడ్డిని, డాక్టర్ అల్లం శ్రీనివా సులును చెంబేటి ప్రసాద్, వాయిగుండ్ల శ్రీనివా సులు, పిడుగు మధు తదితరులు ఘనంగా సన్మానించారు. బ్యాంకు జనరల్‌బాడీ సమావేశంలో వారు శాలువాలు కప్పి పూల మాలలు వేసి ఘనంగా సన్మానించి వారికి అభినందనలు తెలిపారు.

## రాక్షస పాలన ను అంతమొందిద్దాం



**వరికుంటపాడు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :** రాష్ట్రంలో సాగుతున్న రాక్షస పాలనను అంతమొందిచిందేకు ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్త నడుంబిగించాలనీ ఉదయగిరి మాజీ శాసన సభ్యులు, టిడిపి ఇన్‌చార్జీ బొలి నేని వెంకటరామారావు అన్నా రు. మండలంలోని బోగ్యంవారిపల్లి సెంటర్ నందు మండల పార్టీ అధ్యక్షుడు చంద్రా మధుసూధన్‌రావు ఆధ్వర్యంలో జరిగిన మోత మోగిద్దాం కార్యక్రమములో పాల్గొని, విజిల్ వేస్తు, చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ప్రధాన కార్యదర్శి లోకేష్ సతీమణీ నారా బ్రహ్మణీ పిలుపు మేరకు, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ ను ఖండించడం కోసం రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి శ్రేణులు మోత మోగించి, జగన్ చేసిన తప్పిదాన్ని తెలిపారన్నారు. చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా జైలు నుండి విడుదల అయ్యి వస్తారన్నారు. 2024 ఎన్నికల్లో ప్రతి కార్యకర్త ఓ సైనికుడిలా పని చేసి, చంద్రబాబు నాయుడు ను ము ఖ్యమంత్రి గా చేసుకోవాలన్నారు. స్కిల్ డెవలప్ మెంట్ లో ఎలాంటి అవినీతి చోటు చేసుకోకపోయిన, రాక్షస ముఖ్యమంత్రి రాజకీయ కక్ష తోనే చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేయించారనీ, అందుకు తగిన మూల్యం చెల్లించక తప్పదనీ, జగన్‌రెడ్డి కి ప్రజలే బుద్ది చెప్తారన్నారు. ఈ కార్యక్రమములో మండల పార్టీ ప్రధాన కార్య దర్శి పోలుబోయిన శ్రీకాంత్ యాదవ్, తెలుగు యువత అధ్యక్షుడు ముజ్జె లక్ష్మీనారాయణ, పార్టీ సీనియర్ నా యకులు చంద్రా ఉమామహేశ్వరరావు, వెంకయ్య, జనసేన మండల అధ్యక్షుడు రసూల్ పఠాన్, నేతలు పోకా మహేష్ పావులూరి రవీంద్రబాబు, తెల్లగొర్ల వెంకటయ్య, ఆరోన్, లాభాన్, మానం కొండలరావు, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

## వంద డిజిటల్‌తరగతి గదుల ఏర్పాటు లక్ష్యం



**ఆత్మకూరు, సెప్టెంబర్30ప్రభాతవార్త :** ఆత్మకూరు నియోజకవర్గంలోని విద్యార్థులకు నైపుణ్యాలను పెంపొం దించాలన్న లక్ష్యంగా 100 పాఠశాలల్లో డిజిటల్ తరగతిగదులను పారంభించాలన్న లక్ష్యంగా కృషిచేస్తు న్నామని స్థానిక శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆత్మకూరులోని ప్రభుత్వఉన్నతపాఠశాలలో ఆత్మకూరు దేవలప్‌మెంట్ ఫోరమ్, సీడ్స్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో అమెరికాలో ఉంటున్న ఆత్మకూరు వాసి డాక్టర్ గుండాల సూర్యనారాయణరెడ్డి సహకారంతో రెండు డిజిటల్ తరగతి గదులను ఎమ్మెల్యే మేక పాటి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈపాఠశాల పూర్వవిద్యార్థి, అమెరికాలో ఉంటున్న డాక్టర్ గుండాల సూర్యనారాయణరెడ్డి షహకారంతో ఈ డిజిటల్ తరగతిగదులను ప్రారంభించామన్నారు. పెరుగుతున్న పోటీప్రపంచంలో విద్యార్థులకు నైపుణ్యాలు అత్యంతావశ్యకమని, ఎంతో పయోజనకరమని ఆయన తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నాడునేడు కార్యక్రమం ద్వారా పాఠశాలలను అభివృద్ది పరిచారని, విద్యార్థులను పాఠశాలలవైపు ఆకర్షింపజేస్తున్నారని ఆయన తెలిపారు. డిజిటల్ క్లాస్‌రూమ్‌ల ఏర్పాటుతో విద్యార్థులకు నైపుణ్యాలతో కూడిన విద్య లభిస్తుందన్నారు. ఈ డిజిటల్ క్లాస్‌రూముల ఏర్పాటుకు గత ఆరునెలలుగా శ్రమి స్తున్నామన్నారు. విద్యతోపాటు అన్ని రంగాల్లో నైపుణ్యం అందించే విధంగా డిజిటల్ బోధన ఉపయో గపడుతుందన్నారు. దాంతోపాటు డిజిటల్‌లైబరి, ఇంగ్లీషుస్కిల్‌డెవలప్‌మెంట్, కంప్యూటర్‌లైబ్రరి అందుబాటులో ఉంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు వివిద సంస్థలద్వారా ఉపకారవేతనాలను అందించి ప్రోత్సహిస్తామని ఎమ్మెల్యే వెల్లడించారు. ఆత్మకూరు నియోజకవర్గంలో విద్యార్థులను ప్రోత్సహించి పోటీప్రపంచంలో ముందువరుసలో ఉండేలా వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నామని విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని అనంతలక్ష్మి, పేరెంట్స్ కమిటీ చైర్మెన్ ఒంటేరు మల్లికార్జున, మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, పలువురు ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి సంపూర్ణ వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం



**సైదాపురం, సెప్టెంబరు 30, ప్రభాతవార్త** ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ప్రతి కుటుంబానికి సంపూర్ణ వైద్యం అం దించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగన్న ఆరోగ్య సురక్ష పథకం ఏర్పాటు చేయడం జరిగిందని నెల్లూరు జిల్లా జడ్పీ సీఈఓ చిరంజీవి తెలిపారు. మండల పరిధిలోని రామసాగరం గ్రామంలో వైద్యఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీసీఈఓ చిరంజీవి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా ప్రతి కుటుంబానికి మంచి ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. రామసాగరం విలేజ్ క్లీనిక్ పరిధిలో ఉన్న 338 మందికి ఏడు రకాల వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. వీరితో 90మంది జగనన్న కంటి వెలుగు ద్వారా కంటి పరీక్షలు, 35 మంది విద్యార్థులకు జనరల్ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఎంపీడీఓ మీసాల వెంకటేశ్వర్లు, సీడీపీఓ సునంద, గ్రామసర్పంచ్ ముతుకూరు వెంకటరత్నమ్మ, వైద్యులు జనార్ధన్, శ్రావణి, నాయకులు శేఖర్ నాయుడు, పార్థసారది, వీఆర్వో సుబ్బయ్య, పంచాయతీ కార్యదర్శి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసంక్షేమం, అభివృద్ధి మా ప్రభుత్వ లక్ష్యం -ఎమ్మెల్యే




**ఆత్మకూరు, సెప్టెంబర్30ప్రభాతవార్త :** రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలసంక్షేమం, అన్ని ప్రాంతాల అభివృద్ధి తమ ప్రభుత్వ లక్ష్యమని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన శనివారం ఆత్మకూరు మండలంలోని చెర్లోయడవల్లి, నాగులపాడు, రావులకొల్లు గ్రామాలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్స వాలు, శంఖుస్థాపనల్లో పాల్గొన్నారు. రాష్ట్రముఖ్యమంతి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి అన్నివర్గాల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకొని విభిన్నతరహాలో కార్యక్రమాలు రూపొందించి అమలు చేస్తున్నారన్నారు. తొలుత చెర్లోయడవల్లికి ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి విచ్చేయగా అదే గ్రామానికి చెందిన ఆత్మకూరు మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, సర్పంచ్, వైసిపి నాయకులు ఘనస్వాగతం పలికారు. గ్రామం లోని ఆలయాల్లో ఎమ్మెల్యే ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం గ్రామంలో 40లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన గ్రామ సచివాలయభవనాన్ని విక్రమ్‌రెడ్డి ప్రారంభించారు. 17.5లక్షల రూపాయలతో నిర్మించిన వైఎస్‌ఆర్ హెల్త్‌క్లినిక్ భవనాన్ని, 21.8లక్షలతో నిర్మించిన రైతుభరోసా కేంద్రాన్ని, 17.67లక్షలతో నిర్మించిన బల్క్‌మిల్క్ కలెక్షన్ యూనిట్ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. గడపగడపకుమనప్రభుత్వం కార్యక్రమం మంజూరైన నిధు లు, మండల పరిషత్ సాధారణ నిధులు 14లక్షలతో నిర్మించిన సిమెంటురోడ్డును ఆయన ప్రారంభించారు. నాగులపాడులో 10లక్షల రూపాయలతో నిర్మించిన సిమెంటురోడ్డును కూడా విక్రమ్‌రెడ్డి ప్రారంభించారు. నాగులపాడులో 4.985లక్షలతో కల్వర్టు నిర్మాణాన్ని ఆయన ప్రారంభించారు. రావులకొల్లులో 8లక్షలతో ఎస్‌సి, ఎస్టీ కాలనీల్లో నిర్మించిన సైడుకాలువలను ఎమ్మెల్యే మేకపాటి ప్రారంభించారు. ఈసందర్భంగా విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజలందరికీ ఉపయోగపడేలా ప్రజలకు ప్రభుత్వ సేవలను అందుబాటులో ఉండేవిధంగా సచివాలయ వ్యవస్థను తెచ్చారన్నారు. రైతులు తమ గ్రామంలోనే అవసరమైన వ్యవసాయోత్పత్తులు పొందేలా రైతుభరోసాకేంద్రాలను, వైద్యసేవలు అందుబాటులో ఉండేలా విలేజ్‌హెల్త్‌క్లినిక్‌లు, పాడిరైతుల కోసం బల్క్‌మిల్క్‌కలెక్షన్‌సెంటర్లు ఏర్పాటు చేసి భవనాలను నిర్మించారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గడపగడపకుమనప్రభుత్వం కార్యక్రమం ద్వారా గ్రామాల్లో సమస్యలు తెలుసుకుంటూ పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామస్వపరిపాలన లక్ష్యంగా అందరి అభ్యున్నతిని ఆకాంక్షిస్తూ జగన్మోహన్‌రెడ్డి పాలన సాగిస్తు న్నా రన్నారు. గడపగడపకమనప్రభుత్వం కార్యక్రమం ద్వారా గ్రామీణప్రాంతాల్లో అవసరమైన అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. కార్యక్రమం అనంతరం ఆయన నాగులపాడులోని ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. అక్కడి మౌళికవసతులు, పాఠశాల నిర్వహణాతీరును ఆయన పరిశీలించారు. నాడునేడు ద్వారా పాఠశాల సర్వాంగసుందరంగా మారడంపట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. కాసేపు ఆయనవిద్యార్థులతో ముచ్చ టించారు. మౌళికవసతులు, మధ్యాహ్నభోజనం ఎలా ఉన్నాయని ఆయన విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. చెర్లోయడవల్లిలో వైసిపి నాయకులు, అభిమానులు మేకపాటి విక్రమ్‌రెడ్డి, కేతా వేణుగోపాల్‌రెడ్డిలను గజమాలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీవో ఎస్.కరుణకుమారి, ఆత్మకూరు మండల జెడ్పిటిసి మెంబర్ పెమ్మసాని పసన్నలక్ష్మి, ఆత్మకూరు మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, ఆత్మకూరు పట్టణ వైసిపి అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనందరెడ్డి, బట్టేపాడు పిఏసిఎస్ అధ్యక్షుడు బొమ్మిరెడ్డి రవికు మార్‌రెడ్డి, వైసిపి నాయకులు ఎస్.వెంకటరమణారెడ్డి, రామిరెడ్డి మోహన్‌రెడ్డి, పలువురు నాయకులు, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌జిఎఫ్ జిల్లాస్థాయి క్రీడా జట్లకు ఎంపికైన కిషోర్స్ రత్నం విద్యార్థులు



**నెల్లూరు, సెప్టెంబరు30 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక ఏసీసుబ్బారెడ్డి క్రీడాప్రాంగణంలో నాలుగు రోజులపాటూ నిర్వహించిన స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ జిల్లా స్థాయి బాలబాలిక క్రీడా జట్ల ఎంపికల్లో నగరం లోని డాక్టర్ రత్నం యాక్టివిటీ టైమ్‌జోన్ విద్యా ర్థులు సత్తా చాటారు. అండర్-14 ఆర్చరీ బాలికల విభా గంలో సిమెచ్ జాన్వి ఆరాధ్య, అండర్-17 బాలికల విభాగంలో రికర్వ్‌భౌ విభాగంలో నిఖిలలను ఎంపికై యారు .అలాగే టేబుల్ టెన్నిస్‌లో సిహెచ్.వాసవ్యకృష్ణ, బివి .సూర్యజ స్వంత్‌లు జిల్లాస్థాయి జట్లకు పంపికై రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల జీఎం రామూర్తి నాయుడు మాట్లా డుతు తమ విద్యాసంస్థల్లో విద్యార్థులకు చదువుతోపాటూ క్రీడల్లో కూడా ఉత్తమ శిక్షణ ఇవ్వటం జరుగు తుందన్నారు. గతంలో తమ విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కూడా రాణించారని గుర్తుచేశారు. జిల్లాస్థాయికి ఎంపికైన విద్యార్థులు విద్యాసంస్థల డైరెక్టర్స్ డాక్టర్ కృష్ణకిషోర్, వాసంతి కిషోర్‌లు ప్రత్యేకంగా అభినందించటం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ అజయ్‌సింగ్, ప్రిన్సిపాల్ మణిమాల, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మూడు నెలల్లో మన ప్రభుత్వమే



**నెల్లూరు సెప్టెంబర్ 30, ప్రభాతవార్త-వైద్యం** అందరు ధైర్యంగా ఉండాలని వచ్చే మూడు నెలల్లో మన తెలుగుదేశం ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని తెలుగుదేశం పార్టీ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం రూరల్ ఎమ్మెల్యే కార్యాయంలో ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి 18 గ్రామాల ముఖ్యనేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ శనివారం సాయంత్రం 7గంటల నుండి 7గంటల 5నిమిషాల వరకు చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా ఆయనకు సంఘీభావంగా గ్రామాల్లో ఎక్కడికక్కడ గంట మోగిస్తూ, శబ్దం చేస్తూ నిరసన తెలియచేయాలని ఆయన పిలుపునిచ్చారు. అక్టోబర్ 2న ఉదయం 9గంటల 30నిమిషాలకు గాంధీబొమ్మ కూడలి నుండి ఓ గాంధీమహాత్మా మీరు తెచ్చిన స్వాతంత్ర్యం ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడా కనిపించడం లేదంటూ శాంతియుత నిరసన ర్యాలీని చేస్తున్నట్లు ఆ ర్యాలీని విజయవంతం చేయాలని ఆయన కోరారు. జిల్లాలో ఉండే ముఖ్య నాయకులు అందరూర ఈ కార్యక్రమానికి హాజరు అవుతారన్నారు. పోలీసుల నిర్భంధాలను, నిషేధాజ్ఞలను లెక్క చేయకుండా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. పోలీసులు హౌస్ అరెస్టులు చేసినా అనేకసార్లు నా మంచితనంతో సహకరించా, నా మంచితనాన్ని అలుసుగా తీసుకోవద్దని శ్రీధర్‌రెడ్డి హెచ్చరించారు. 2024లో ఎన్నికల్లో జడ్జీలుగా ప్రజలు ఉంటూ ప్రజాకోర్టులో టీడీపీ, జనసేన పార్టీ కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని కోటంరెడ్డి అన్నారు. నెల్లూరు జిల్లాలో 10కి సీట్లు టీడీపీ, జనసేన కూటమి గెలిచి తీరుతుందన్నారు. కష్టాల్లో ఎవరైతే టీడీపీకి అండగా ఉన్నారో వారికి ఎల్లప్పుడూ నేను అండగా ఉంటానని శ్రీధర్‌రెడ్డి హామీ ఇచ్చారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి న్యాయం చేస్తాం



**సైదాపురం, సెప్టెంబరు 30, ప్రభాతవార్త** మండల పరిధిలోని పాలూరు రాజుపాలెం గ్రామంలోని గిరిజనవాడలో ఆత్మహత్య చేసుకుని మృతిచెందిన ఎల్లంపల్లి పెంచలయ్య కుటుంబాన్ని అన్ని విధాలుగా న్యాయం చేస్తామని రాష్ట్ర ఎస్టీ కమీషన్ సభ్యులు వడిత్యా శంకర్‌నాయక్ తెలిపారు. ఎల్లంపల్లి పెంచలయ్య ఐదు నెలల క్రితం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుని మృతి చెందారు. అయితే అతడి మృతిపై పలు అనుమానాలు ఉన్నాయని కుటుంబ సభ్యులు రాష్ట్ర ఎస్టీ కమీషన్‌కు ఫిర్యాదు చేయడంతో కమీషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి మృతికి గల కారణాలపై విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంచలయ్య మృతికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపించి 15 రోజుల లోపు పూర్తి నివేదిక ఎస్టీ కమీషన్‌కు అందించాలని పోలీసులకు తెలిపారు. బాధిత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా న్యాయం చేస్తుందని అన్నారు. గిరిజనుల అభివృద్దే ధ్యేయంగా ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెడుతూ వారి సమస్యలను పరిష్కరించేందుకు ఎస్టీ కమీషన్‌ను తీసుకురావడం జరిగిందని అన్నారు. ఆయన వెంట ఆత్మకూరు డీఎస్పీ కోటారెడ్డి, సీఐ సుబ్రహ్మణ్యం, తహశీల్దార్ శ్రీనివాసులు, ఎస్సై చల్లా వాసు, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు పెంచలయ్య తదితరులు ఉన్నారు.




## కౌన్సిలర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**ఆత్మకూరు, సెప్టెంబర్30ప్రభాతవార్త :** ఆత్మకూరులో ఇటీవల మృతిచెందిన మున్సిపల్ కౌన్సిలర్ కొండా యుగలక్ష్మి కుటుంబాన్ని శనివారం స్థానిక శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పరామర్శించారు. ఇటీవల యుగలక్ష్మి అనారోగ్యంతో మృతిచెందగా అసెంబ్లీసమావేశాల్లో ఉన్న ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేయడం , ఫోన్‌లో ఆకుటుంబాన్ని పరామర్శించి ఓదార్చడం తెల్సిందే. కాగా శనివారం ఆయన నేరుగా ఆత్మకూరులోని యు గలక్ష్మి ఇంటికెళ్లి ఆమె భర్త కొండా వెంకటేశ్వర్లు, బిడ్డ, ఇతర కుటుంబసభ్యులను పరామ ర్శించారు. యుగలక్ష్మి మృతి అత్యంత బాధాకరమని, ఆమె మృతికి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. వెంక టేశ్వర్లును ఓదార్చి ఆయనకు ధైర్యం చెప్పారు. ఈకార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## ఆక్వాకల్చర్ యాజమాన్యం పద్ధతులపై రైతులకు శిక్షణా తరగతులు



**ఇందుకూరుపేట, సెప్టెంబరు 30, ప్రభాతవార్త** మండలంలోని సోమరాజుపల్లి గ్రామంలో ఆక్వా రైతులకు ఉత్తమ దిగుబడులు సాధించేందుకు పలు రకాల పద్ధతులపై రైతులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎంపెడ డిప్యూటీ డైరక్టర్ శివ రాజన్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆక్వా సాగు చేస్తున్న రైతులు ఆక్వా కల్చర్‌లో తక్కువ సమయంలో ఉత్తమ దిగుబడి లాభాలు పొందవచ్చన్నారు. రైతులు ఆక్వా సాగులో మెలుకువలు తెలుసుకొని సరైన సమయంలో పెట్టుబడి పెట్టి రైతులు నేరుగా అధిక ధరలకు సరుకును అమ్ముకోవచ్చన్నారు. రైతులకు ఆక్వా సాగుపై మంచిపట్టు సాధించే విధంగా శిక్షణ తరగతులు నిర్వహించమని తెలిపారు. దళారులను మధ్య వర్తులను నమ్మి పోస పోవద్దని అన్నారు. అనంతరం జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ డాక్టర్ కే.అయ్యప్పన్ మాట్లాడుతూ ఆక్వా రం గంలో వివిధ రకాల విభిన్న జాతుల గురించి వాటి యొక్క సాగు గురించి వివరించారు. అనంతరం ఐదు రోజులు శిక్షణ పొందిన రైతులకు సర్టిఫికేట్లను అందజేశారు. ఈకార్యక్రమంలో ఫీల్డ్ టెక్నికల్ ఆఫీసర్ అంజ య్య, నాక్సా ఫీల్డ్ మేనేజర్ రవీంద్ర, విలేజ్ ఫిషరీస్ అసిస్టెంట్ హేమలత, ఆక్వా రైతులు పాల్గొన్నారు.

## వేమిరెడ్డి ప్రశాంతిని కలిసిన మేయర్ దంపతులు



**నెల్లూరు సిటీ, సెప్టెంబరు 30, ప్రభాతవార్త** తిరుమల తిఉపతి దేవస్థానం ఢిల్లీ స్థానిక సలహా మండలి చైర్‌పర్సన్ వేమిరెడ్డి ప్రశాంతిని నెల్లూరు నగర మేయర్ పొట్లూరి స్రవంతి, జయవర్ధన్ దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. మినీ బైపాస్ రోడ్డులోని వేమిరెడ్డి నివాసంలో ప్రశాంతిరెడ్డికి పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించారు.

## ఎంపీ వేమిరెడ్డిని కలిసిన గూడూరు ఆర్డీఓ



**నెల్లూరు సిటీ, సెప్టెంబరు 30, ప్రభాతవార్త** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని తిరుపతి జిల్లా గూడూరు ఆర్డీఓ కిరణ్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. నెల్లూరు నగరం మినీ బైపాస్ రోడ్డులోని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నివాసంలో ఎంపీని శాలువాతో సత్కరించి పూల మొక్క అందించారు. అనంతరం పలు అంశాలపై చర్చించారు.

## క్రికెట్ టోర్నమెంట్‌కు హాజరు కావాలని ఎంపీకి ఆహ్వానం



**నెల్లూరు సిటీ, సెప్టెంబరు 30, ప్రభాతవార్త** ఛాంపియన్ లీగ్ నెల్లూరు టీ 20 క్రికెట్ పోటీలకు నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని లీగ్ నిర్వాహకులు ఆహ్వానించారు. అక్టోబరు 7వ తేదీ నుంచి నెల్లూరులోని పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో జరగనున్న టీ20 క్రికెట్ పోటీలకు ముఖ్య అతిధిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా లీగ్ కోఆర్డినేటర్ ప్రజ్వాన్ లీగ్ విశేషాలను ఎంపికి వివరించారు. గతంలో లీగ్ సీజన్-1 నిర్వహించామని, ప్రస్తుతం సీజన్-2 నిర్వహిస్తున్నామని నిర్వాహకులు ఎంపీకి వివరించారు. డిసెంబరు, జనవరిలో నిర్వహించే నాకౌట్‌లో రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి క్రీడాకారులు సైతం పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో ప్రసాద్, శ్యాం, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## జేసీఎస్, క్లస్టర్ ఇన్‌ఛార్జిలతో ఎంపీ సమీక్ష



**నెల్లూరు సిటీ, సెప్టెంబరు 30, ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి సంబంధించి, వైసీపీ క్లస్టర్స్ ఇన్‌ఛార్జీలు, జేసీఎస్ ఇన్‌ఛార్జీలు, ఎంపీపీ, రూరల్ పార్టీ అధ్యక్షులు తదితరులతో పార్లమెంటు సభ్యులు, రూరల్ ఇన్‌ఛార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. నెల్లూరు రూరల్‌కు సంబంధించి పలు అంశాలపై ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి సమీక్షించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్ర మాలను ప్రజల్లోకి ఏ విధంగా తీసుకెళ్లాలి. ప్రజలకు అర్థమయ్యే విధంగా డోర్ టూ డోర్ కార్యక్రమాలు ఏ విధంగా చేపట్టాలి అనే అంశాలపైన ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి క్షుణ్ణంగా చర్చించారు. ఈ సమీక్ష సమావేశంలో నెల్లూరు రూరల్ జేసీఎస్ ఇన్‌ఛార్జీలు మొయిళ్ళ సురేష్‌రెడ్డి, దారా వంశీ, కొండసాయిరెడ్డి, క్లస్టర్ ఇన్‌ఛార్జీలు ముడియాల రామిరెడ్డి, పాతపాటి పుల్లారెడ్డి, టీవీఎస్ కమల్, బెజవాడ మేఘనాథ్ సింగ్, ఎంపీపీ బూడిద విజయకుమార్, రూరల్ మండల వైసీపీ అధ్యక్షులు పుచ్చలపల్లి రాంప్రసాద్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.